# పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా..

### వన మహోత్సవం యజ్ఞంలా కొనసాగాలి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

### మున్సిపల్ పరిధిలో 1.10 లక్షల మొక్కల లక్ష్యం..

### వన మహోత్సవ ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న చైర్మన్ నరేందర్ హాజరు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
వనమహోత్సవం ఒక యజ్ఞంలా కొనసాగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.వన మహోత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిగ్రీ కళాశాల మైదానం, పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్ కమిషనర్ చీమ వెంకన్న, కౌన్సిలర్లు స్థానిక నేతలు కార్యకర్తలు అధికారులు సిబ్బంది కమిషనర్ తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ వ్యాప్తంగా వన మహోత్సవం పురస్కరించుకొని మొత్తం 1.10 లక్షల మొక్కలు నాటుతామని తెలిపారు. వరమోత్సవం మొదటిరోజు వెయ్యి ముక్కలు నాటుతున్నామని చెప్పారు.డిగ్రీ కళాశాల మైదానంలో 500 మొక్కలు ఇతర బహిరంగ ప్రదేశాలలో మరో 500 మొక్కలు ఈ ఒక్క రోజుల్లోనే నాటుతామని చెప్పారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే శంకర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు,వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ రవీందర్ రెడ్డి,చెంది తిరుపతిరెడ్డి విశాలా విశ్వం బాలరాజ్ గౌడ్, ఎంపీటీసీ కృష్ణ,జూపల్లి కౌసల్య,పిల్లి శారద శేఖర్,ఇబ్రహీం కౌన్సిలర్ జి టి శ్రీనివాస్,ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్,ఈశ్వర్ రాజు,ముబారక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

# విధిగా మొక్కలు నాటాలి

### : ఎ.విజేతరెడ్డి

### దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా వన మహోత్సవం..

### మొక్కలను పెంచాలంటూ పురవీధుల్లో విద్యార్థుల ర్యాలీ..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూలై:12: పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎ.విజేత రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం దిల్ సుఖ్ నగర్ పురవీధుల్లో మొక్కలను పెంచాలని కోరుతూ విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఎ.విజేత రెడ్డి మాట్లాడుతూ, పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటి బాధ్యతగా వాటిని పరిరక్షించాలని సూచించారు. మొక్కలను పెంచితేనే దేశం పచ్చగా ఉంటుందని,విధిగా మొక్కలు నాటేలా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. పచ్చదనాన్ని పెంపొంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని,ఆ బాధ్యతను ప్రతి పౌరుడు అనుసరించాలని పాఠశాల ప్రిన్సిపాల్ రీమా ముఖర్జీ సూచించారు. పచ్చదనాన్ని పెంపొంచాలని కోరుతూ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్.లావణ్య, ఫిజికల్ ట్రైనర్స్ పీఎం.రాము, ఎన్.రాజేందర్, ఉపాధ్యాయులు,అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన డీజీపీకి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు..



ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ రాష్ట్ర నూతన డిజీపీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి జితేందర్ ను తెలంగాణ ఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,డిజిపి ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు వివిధ ఆఫీసులో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి డీజీపీ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న టీఎన్జీవోస్ ను అభినందించి ఉద్యోగులు భద్రతను కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సిటీ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్, భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులు మల్లారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తులసిరాం లంకలో సీపీఐ(ఎం) బస్తీ బాట



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట నియోజకవర్గంలోని తులసిరాం లంకలో సీపీఐ(ఎం) పార్టీ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా నేడు సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు మహేందర్‌తో కలిసి పర్యటించారు. ఈ సంర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,మూసి అభివృద్ధి పేరుతో పేదలు ప్రజలు కట్టుకున్నఇండ్లను కూల్చి వేయడం సరికాదన్నారు. లండన్ కి వెళ్లి అక్కడ ఉన్న నదిని పరిశీలించిన పిమ్మట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ నది అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించిందన్నారు. రెవెన్యూ మున్సిపల్ ఇరిగేషన్ పోలీసు అధికారు బృందం మూసి పరివాహ ప్రాంతాల్లో బస్తీలను సందర్శిస్తూ 11 మండలాల్లో 11,500 పేద ప్రజలు భయాందోళన గురవుతున్నారు. పేద ప్రజలు తక్కువ ధరకు భూములను కొని ఇల్లు కట్టుకున్నారు.కొంత ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని అబ్బుకొని కోట్లు సంపాదించారు. ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నప్పుడే అడ్డుకొని ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. పేదలు కట్టుకున్న ఇండ్లని కూల్చివేయాలని ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.రాములు,షబానా, సోమయ్య,వరలక్ష్మి, అన్నపూర్ణ,మహేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భోనాల వేడుకల్లో పాల్గొన్న లక్ష్మణ్ రావ్



ప్రజావినికిడి, (సికింద్రాబాద్): తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ సాయి కుమార్, పీ.శివ్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటి వారు లక్ష్మణ్ కు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యర్రం శ్రీనివాస్ (విపి),మనోజ్ మొగల్గిడ్డి,నరేష్, ప్రవీణ్ యాదవ్,అస్మిత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు సాయికి శుభాకాంక్షలు తెలిపిన యశ్వంత్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఫిషరిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మెట్టు సాయి నియామకం చేపట్టిన సందర్భంగా వారి చాంబర్‌లో అంబర్ పేట్ బీజేపీ కంటెస్ట్ కార్పొరేటర్ యశ్వంత్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకెను అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మెట్టు సాయి మాట్టాడుతూ,అంబర్ పేట నియోజక వర్గంలో చేపల మార్కెట్ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని హీమీనిచ్చారు. కార్యక్రమంలో ఉదయ్ కిరణ్,ప్రణీత్ కుమార్, నాసా ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

### :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత కుమారుడు రోహిత్ గారికి 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నాగోల్ డివిజన్ పరిధిలోని మమత నగర్ నందు నివాసం ఉంటున్న వంశీకృష్ణ కాన్సర్ సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుత్తా లక్ష్మారెడ్డి,చీర శ్రీనివాస్,శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పోచంపల్లి రమణారావు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దూదిల్ల శ్రీధర్ బాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పంచాంగం ఇచ్చినవాళ్లు భోపా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వింజమూరి సుధాకర్ టిఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు మాత్రవాడి శ్రవణ్ కుమార్, తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షులు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ,భోపా కంచనపల్లి కిరణ్ కుమార్,ఇండస్ట్రీస్ అనిల్ గారు తదితరులు పాల్గొని మంత్రిని సన్మానించారు.

# తెలంగాణ నాట్య అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పుంజాల అలేఖ్య వినయ్ కుమార్... పాల్గొన్న మంత్రులు, ప్రముఖులు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):జూలై 12, తెలంగాణ నాట్య అకాడమీ చైర్మన్ గా పుంజాల అలేఖ్య శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు,పుంజాల వినయ్ కుమార్ పలువురు మేధావులు, ప్రముఖులు, అభిమానులు హాజరయ్యారు.ఇదిలా ఉండగా నాట్య రంగానికి ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఆలేఖ్యకు నాట్య అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. గుంజాల అలేఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నాట్యరంగం మరింత అభివృద్ధి చందన ఉన్నదని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మామిడి హరికృష్ణ ఆకుల రంజిత్ కుమార్ అతిరథ మహారధులు పాల్గొన్నారు.



# షాద్ మున్సిపల్ పరిపాలన సౌలభ్యంగా ఉండాలి..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

**అభివృద్ధి విషయాల్లో అందరిని భాగస్వాములు చేయండి.. నిధులు,విధుల విషయంలో మార్పు రావాలి..**

**మీ ఆత్మీయ అభిమానాన్ని ఎన్నటికీ మరువను.. షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి సన్మానం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
పురపాలక సంఘం పరిపాలన సౌలభ్యం అందరికీ ఉండాలంటే, స్థానిక ప్రజా ప్రతినిధులను.. అధికారులను అందరిని నిధుల, విధుల విషయంలో భాగస్వాములను చేయాలని మహబూబ్ నగర్,రంగారెడ్డి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు.స్థానిక మున్సిపల్ చైర్మన్ కే. నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశం కార్యక్రమానికి మొదటిసారిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరు కాగా ఆయనను మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ఆయా కాలనీలను దృష్టిలో పెట్టుకొని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి వార్డుకు పారిశుద్ధ కార్మికులు ఇద్దరిని బాధ్యతగా పెట్టాలని పేర్కొన్నారు. ప్రతినిత్యం పారిశుద్ధ్య విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ప్రజలకు పారిశుద్ధ విషయంలో పూర్తిస్థాయిలో సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను పెంచాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో కలిసికట్టుగా సమిష్టి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు స్వతహాగా చేపట్టకూడదని తెలిపారు.వచ్చిన నిధులను ఆయా వార్డుల్లోని కౌన్సిలర్లకు తెలియజేసి వారి అంగీకారంతో అభివృద్ధి పనులు చేపడితే పారదర్శక పాలన ఉంటుందని సూచించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు మున్సిపల్ శాఖ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. 10 లక్షల పనుల వరకు టెండర్ వేయకుండా కౌన్సిలర్లకు నేరుగా వాటిని అభివృద్ధి చేసే అధికారం కల్పించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా సూచించారు. పురపాలక సంఘం నుండి ఖర్చు పెట్టే ప్రభుత్వానికి చెందిన ప్రతి పైసా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన ఉండాలని వారి ప్రమేయం లేకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని మరోసారి స్పష్టం చేశారు.ఈ ఆత్మీయ అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేందర్కౌన్సిలర్లు వెంకటరామిరెడ్డి, కృష్ణవేణి,లతా గౌడ్, మాధురి,జూపల్లి కౌసల్య,మానస, ఆరిఫా బేగం,చెట్ల పావని,అగ్గనూరు విశాల,కొందుటి మహేశ్వరి,పిల్లి శారద, సరిత యాదవ్, శాంతమ్మ,ప్రేమలత, శ్రీనివాస్ గౌడ్, జిటి శ్రీనివాస్,కానుగు అనంతయ్య, బచ్చలి నరసింహ,ఈశ్వర్ రాజు,పిల్లి శేఖర్,చిన్న యాదగిరి,యాదవ్ జూపల్లి శంకర్,చెట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి...

## ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి..



ప్రజావినికిడి,(రంగారెడ్డి):
రంగారెడ్డి జిల్లా,జూలై 12,ఇబ్రహీం పట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మేడ్చల్,రంగారెడ్డి జిల్లా పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్,రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాలలో 24 మంది ఎమ్మెల్యేలలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అని గుర్తు చేశారు.జిహెచ్ఎంసి పరిధితో పాటు రంగారెడ్డి జిల్లా, మేడ్చల్,హైదరాబాద్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి బిఆర్ఎస్ గాలిని తట్టుకొని భారీ మెజార్టీతో మల్ రెడ్డి రంగారెడ్డి విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది జనాధారణ పొందిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని కొనియాడారు. న్యాయబద్ధంగా మంత్రి పదవి రంగారెడ్డికి ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.అతి త్వరలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించనున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి అన్నారు.మేడ్చల్, రంగారెడ్డి జిల్లా పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి అన్నా అంటే నేనున్నానని పలకరించే మల్ రెడ్డి%అ% రంగారెడ్డికి క్యాబినెట్ లో చోటు కల్పిస్తే కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి అన్నారు.మేడ్చల్, రంగారెడ్డి జిల్లా పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే మల్ రెడ్డి రంగారెడ్డిదే కీలకపాత్ర అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వివరించారు. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంతో ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్సభ ఎంపీ సీట్లను బిజెపి గెలుపొందిందని ఆమె అన్నారు.అసలు సిసలైన కాంగ్రెస్ వాది మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు.గత మూడు ఎన్నికలలో ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసి, కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజాబలం చూపించుకున్న జనాధరణ కలిగిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి కొనియాడారు.ద

# అన్ని దానాల కన్న అన్నదానం మిన్న...

**నిరంతర అన్నదాత... పబ్లిక్ గార్డెన్స్ వద్ద అన్నదాన కార్యక్రమం..**

**శభాష్ జి.సతీష్ రెడ్డి దంపతులు...**



ప్రజావినికిడి, (హైదరాబాద్):జూలై 12:
అవకాశం దొరికితే చాలు అన్నదానానికి సిద్ధంగా ఉంటారు రెడ్డి సతీష్ గుజ్జ.ఎక్కడో నగర శివారు తుర్కయంజాల్ ప్రాంతంలో నివాసం ఉండే జి.సతీష్ రెడ్డి కుటుంబం సేవా దృక్పథంలో మాత్రం ముందుంటుంది.వాళ్ల ఇంట్లో కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలు, శుభకార్యాలు వస్తే చాలు సకుటుంబ సపరివారంగా అప్పటికప్పుడు ఎంజాల కిసుదూర ప్రాంతమైన పబ్లిక్ గార్డెన్స్,బంజారాహిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, బోడుప్పల్ లోని అనాధ శరణాలయం,తదితర ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు జి.సతీష్ రెడ్డి దంపతులు... అదేవిధంగా అనాధ శరణాలయాలు తదితర ప్రాంతాల్లో కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా శుక్రవారం జి.సతీష్ రెడ్డి శ్రీమతి వీణ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులందరూ, బంధుమిత్రులు, స్నేహితులు వెంటరాగా పబ్లిక్ గార్డెన్స్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అది కూడా మాంసాహారంతో పాటు,రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని వడ్డించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో కుల, మత,ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

# తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ను ప్రకటించాలి...

**ముఖ్యమంత్రి రేవంత్, విప్ ఆది శ్రీనివాస్, విహెచ్,బట్టి,పొన్నం, కొండ సురేఖలకు, తీన్మార్ మల్లన్నలకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ విజ్ఞప్తి...**



ప్రజావినికిడి,
(హైదరాబాద్): జూలై 12,మున్నూరు కాపు కుల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించాలని,కానీ కార్పొరేషన్ ఇప్పటివరకు ప్రకటించలేదని అన్నారు.అన్ని కులాలకు కార్పొరేషన్ కమిటీలు చైర్మన్ లు ప్రకటిస్తున్నారు కావున మనం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీ చైర్మన్ ఇప్పటివరకు ప్రకటించనందున మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి మినిస్టర్ క్వార్టర్ లో మున్నూరు కాపుల ప్రధాన డిమాండ్స్ న్యాయమైన కోరికలు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు వినతి పత్రము అందజేయడం జరిగినది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసకి మరియు కొండ సురేఖకి రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రము అందజేయడం జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావుకి వారి నివాసంలో వినతి పత్రము అందజేయడం జరిగినది గాంధీభవన్ లో ఎమ్మెల్సీ శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నకి వినతి పత్రము అందజేయడం జరిగినది మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మున్నూరు కాపుల ప్రధాన డిమాండ్స్ వినతి పత్రం ద్వారా మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు కమిటీ మరియు కార్పొరేషన్ ఫండ్ ప్రతి సంవత్సరం రెండు వేల కోట్ల రూపాయలతో ఇవ్వాలని అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు బాల బాలికల హాస్టల్ భవనం కొరకు రెండు ఎకరాల భూమి భవన నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలు అలాగే హైదరాబాద్ కోకాపేటలో ఆత్మగౌరభవన నిర్మాణం కొరకు 20 కోట్ల రూపాయలు ఇవ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో 24% సుమారు అరవై లక్షల మంది పైగా కుల బాంధవులు ఉన్నారు కావున మనకు జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు గానీ పార్లమెంట్ సభ్యులు గాని మనవాళ్లు తక్కువ ఉన్నారు కావున నామినేటెడ్ పదవులలో గౌరవ ముఖ్యమంత్రి కి మున్నూరు కాపు రాష్ట్ర సంఘం ద్వారా మేము కోరునది మా కుల బాంధవులకు నామినేటెడ్ పదవులలో కార్పొరేషన్లన్నీ వివిధ హోదాలో పదవులలో మాకు అవకాశం ఇవ్వాలని అలాగే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులు ఇవ్వాలని కోరుతున్నాము ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరినాము వారి బిజీ షెడ్యూల్ వలన అపాయింట్మెంట్ దొరకనందున కావున తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరూ తరఫున మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర సంఘం నుండి నుండి ఇచ్చు వినతి పత్రమును మన కుల బంధువు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి వినతి పత్రము అందజేయడం జరుగును త్వరలో మున్నూరు కాపులకు న్యాయమైన కోరికలు డిమాండ్స్ అన్ని నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని న్యాయమైన డిమాండ్స్ ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు అందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులందరికీ రాష్ట్ర కమిటీ ద్వారా జిల్లా మండల గ్రామ కమిటీ సభ్యులందరి ఆధ్వర్యంలో మున్నూరు కాపు ప్రధాన డిమాండ్స్ వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ మహేందర్, పీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలినేని రామ్మోహన్ రావు,జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బాజినేని రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేవియర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్నూరు కాపు అడ్వైజర్ ఎడవల్లి కృష్ణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీఆకుల బాలకృష్ణ గ్రేటర్ హైదరాబాద్ సిటీ యూత్ ప్రెసిడెంట్ శివ పటేల్ సిటీ వైస్ ప్రెసిడెంట్ తోట శ్రవణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం..

**ఉపాధ్యాయుల సేవలు మరువలేం..**

**పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి ధర్ రెడ్డి**



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జులై 12:రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బదిలీ పైన వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో ముఖ్య అతిథి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి ధర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఉందని మంచి గురువులను విద్యార్థులు ఎప్పుడు మరచిపోలేని తెలియజేశారు.ఈ పాఠశాలకు నూతన ఉపాధ్యాయులకు స్వాగతం చెప్పుతూ వారి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తా రని పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిపిఎస్ చైర్మన్ సునీత ఉపాధ్యాయులు సుదర్శన్,వెంకటయ్య, రాజమహేందర్ రెడ్డి, సుధాకర్,మొగులయ్య అంజయ్య,జనార్ధన చారి,నరసింహ చారి, కరుణాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

